సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 16 మార్చి 2024 : పేజీలు 9


## స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే

# ప్రాణాలను ఒదిలిన భగత్ సింగ్



### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే ప్రాణాలను ఒదిలిన భగత్ సింగ్ కు యావత్ భారతం ఘన నివాళులర్పిస్తుందని, మనుష్యులను చంపగలరేమో కానీ వారిలో ఉండే ఆశయాలను కాదు అని చాటి చెప్పిన వీరుడు, యువతలో స్వేచ్ఛాకాంక్షని రగిల్చిన విప్లవ జ్యోతి భగత్ సింగ్ అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. షహీద్ భగత్ సింగ్ విగ్రహం ప్రారంభోత్సవ సందర్భంగా గురువారం సాయంత్రం 05:00 గం.లకు భగత్ సింగ్ నగర్ ఫేజ్-1, వసంత నగర్ కెపిహెచ్బి వద్ద సొసైటీ ఆఫీస్ సమీపంలో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావులతో కలిసి షాహిద్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్సింగ్ అని, మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యజించి, ప్రాణాలను సైతం అర్పించారు. వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్ అని, ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపిందని, గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, షేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, రాఘవేందర్, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మధు గౌడ్, రమేష్, మల్లికార్జున్ యాదవ్, సతీష్ రెడ్డి, మధు, శివ చౌదరి, పుష్ప రెడ్డి, రజిత, ర్శ్మే, వనజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు తెలి పారు. కవితపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రేరేపిత కేసులపై సుప్రీం కోర్టులో కేసులు విచారణలో ఉండగానే ఈడి అధికారులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా మహిళా సాధికా రాత కోసం పోరాడుతూ కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడు తున్న మహిళా నాయకురాలిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ను రాజకీయపరంగా ఎదుర్కోలేని బీజేపీ, కాంగ్రెస్ నాయకత్వం అక్రమంగా కేంద్రప్రభుత్వ సంస్థలను అడ్డుపెట్టుకొని అరెస్టులకు పాల్పడుతూ బెదిరింపు రాజకీయాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీ నాయకత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు..,

## డ్రైనేజీ పనులపై

# కార్పోరేటర్ ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్, విట్టల్ వాడి బస్తీలో జరుగుతున్న డ్రైనేజ్ నూతన పైపులైన్ పనులను శుక్రవారం స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించారు. కార్పొరేటర్ వెళ్లిన సమయంలో అధికారులు అక్కడ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జలమండలి అధికారులకు ఫోన్ చేసి ప్రజాధనంతో జరుగుతున్న పనిని అధికారులు పర్యవేక్షించకపోవడం బాధాకరమని తెలిపారు. అధికారులు కాంట్రాక్టర్ కి పని అప్ప చెప్పి వెళ్లిపోవడం మరియు కాంట్రాక్టర్ కూడా లేబర్ మీద వదిలేసి వెళ్లిపోవడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిని వెంటనే ఆపాలని ఆదేశించారు. శనివారం డీజీఎం కానీ మేనేజర్ కానీ పని వద్ద ఉండి తమ పర్యవేక్షణలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జగదీష్, మున్సిపల్ అధికారి రాము , బస్తీవాసులు పాల్గొన్నారు.

# సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్, వి ఎన్ రెడ్డి నగర్ లో రూ .36లక్షల వ్యయం తో సీవరేజ్ పైపులైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ :నియోజకవర్గం లో అభివృాఎద్ది సంక్షేమానికి అధిక నిధులు ఖర్చుచేస్తున్నామని అన్నారు. ప్రజాసంక్షేమం కొసం నిధులు తీసుకొచ్చి ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్నామన్నారు ,అభివృాద్ధికి స్థానిక ఆధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయము తో పనిచేయాలని సుచించారు. ఈ కార్యక్రమం తో జల మండలి అధికారులు సతీష్ , రోహిత్ జిహెచ్ఎంసీ ఆధికారులు కాలనీ వాసులు ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు .



# సమయంతో ఓ వైద్యుడి పోరాటం

● ఒమన్ నుంచి వచ్చిన రోగికి అత్యవసర ఆపరేషన్, ● కిమ్స్ ఆసుపత్రి వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ నరేంద్రనాథ్ మేడా ఘనత



హైదరాబాద్, మేజర్ న్యూస్,: అత్యవసర వైద్యం అంటే సమయంతో పోరాడాల్సి వస్తుంది. నిమిషాల మీద నిర్ణయాలు తీసుకోవాలి, వెనువెంటనే అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయాలి. కిమ్స్ ఆస్పత్రికి చెందిన వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్రనాథ్ మేడా బృందం సరిగ్గా ఇలాంటి నిర్ణయమే తీసుకుని ఒమన్ నుంచి వచ్చిన ఒక రోగి ప్రాణాలు కాపాడింది. ఇందుకు సంబంధించిన వివరాలను డాక్టర్ నరేంద్రనాథ్ మేడా తెలిపారు. ఈ రోగికి శరీరంలో గుండె నుండి మంచి రక్తాన్ని ఇతర శరీర భాగలకు తీసుకువెళ్లే, ఉదరభాగం లోని రక్తనాళం (అయోర్టా) వాయడం జరిగింది. దానికి తమ సొంత దేశంలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. కానీ ఆ చికిత్స విఫలం అవ్వడం వలన అక్కడ రక్తస్రవం మొదలైంది. ఈ విషయమై ఏం చెయ్యాలో తెలియక వివిధ దేశాల్లోని ఆసుపత్రులను, అక్కడి విద్య బృఎందాన్ని సంప్రదించగా, ఎలాంటి పరిష్కారం దొరకక చివరికి కొంత మంది సలహా మేరకు సికింద్రాబాద్లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. మేం రోగిని పరీక్షించి, ఈ కేసులో తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని గుర్తించి, వెంటనే చికిత్సకు ఓ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. బృఎహద్ధమని(అయోర్టా) వాచిన చోట స్టెంట్ వేయడంతో పాటు మూత్రపిండాలకు వెళ్లే రక్తనాళాల్లోనూ రెండువైపులా స్టెంట్లు వేశాం. దీనివల్ల పాడైన బృఎహద్ధమని ప్రాంతం బాగవ్వడం తో పాటు రక్తసరఫరాను వునరుద్ధరించగలిగాం. మూత్రపిండాలకు వెళ్లే రక్తనాళాల్లోనూ స్టెంట్లు వేయడంతో, అతడి మూత్రపిండాల పనితీరు దెబ్బతినకుండా చక్కగా ఉంది. ఈ శస్త్రచికిత్స మొత్తం శరవేగంగా, సమయంతో పోటీపడుతూ చేయాల్సి వచ్చింది. ఏమాత్రం ఆలస్యం చేసినా లోపల అప్పటికే రక్తస్రవం జరుగుతుండటంతో పరిస్థితి మరింత సమస్యాత్మకం అయ్యేది. చిన్నపాటి పొరపాటు చేసినా ప్రాణాలకే ప్రమాదకరంగా మారేది. అందువల్ల శస్త్రచికిత్స చేసినంతసేవు వూర్తిస్థాయిలో దృఎష్టి సారించాల్సి వచ్చిందని వివరించారు. శస్త్రచికిత్స అనంతరం వూర్తిగా కోలుకున్న రోగి మాట్లాడుతూ,కిమ్స్ ఆస్పత్రిలో డాక్టర్ నరేంద్రనాథ్ మేడా, ఆయన బృఎందం చేసిన శస్త్రచికిత్స వాళ్ల నైవుణ్యానికి ప్రతీక. ఇక్కడ అంకితభావం కలిగిన నర్సులు, మత్తువైద్య నివుణులు, టెక్నీషియన్లు, సహాయ సిబ్బంది ప్రతి ఒక్కరూ చాలా కీలకపాత్రలు పోషించారు. వారందరి నిబద్ధత, తక్షణ స్పందన వల్లే ఈరోజు నేనిలా ప్రాణాలతో నిలబడ్డాను. ఇలాంటి వృఎత్తిలో ప్రతి క్షణం అమూల్యమే. వారు తీసుకునే ప్రతి నిర్ణయం చావుబతుకులను నిర్ణయిస్తుంది. ఈ విషయంలో మాత్రం డాక్టర్ నరేంద్రనాథ్ మేడా అపార నైవుణ్యానికి నిదర్శనంగా నిలిచారు. ఆయనతో పాటు డాక్టర్ రంజిత్, డాక్టర్ అజయ్, డాక్టర్ ప్రియ భారతి, డాక్టర్ విశాల్, ఇంకా మొత్తం బృఎందానికి మేం చాలా కృఎతజ్ఞులం అని చెప్పారు.

# ఎంఆర్ఐఈటిలో ఘనంగా ప్రారంభమైన టెక్నికల్ ఫెస్ట్

దుండిగల్ మేజర్ న్యూస్ : మైసమ్మ గోడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ టెక్నోత్సవ్ 2024 ని, కళాశాల అడ్వైజర్ డాక్టర్ ఎం అశోక్, కళాశాల ఇన్చార్జి, ప్రిన్సిపల్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిజ్ఞానాన్ని విస్తృఎతం చేసుకోవడానికి టెక్నికల్ ఫెస్టులు సాంకేతిక ప్రదర్శనలు, సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం టెక్నోత్సవ్ కార్యక్రమాన్ని జరువుతున్నట్లు, ఈ జాతీయ సదస్సుకు 1000కి పైగా రిజిస్ట్రేషన్ నమోదు అయ్యాయని తెలిపారు. రెండు రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టెక్నోత్సవ్ సావినార్ సిడిని ఆవిష్కరించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐఈటి ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, డీన్ లు విద్యార్థులు పాల్గొన్నారు.




## అయోధ్యలోని శ్రీ రామ మందిరం ప్రతిష్ఠ క్యాలండర్‌ను పంపిణీ చేసిన బి.జె.పి. నేత కొల్లూరు పవన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మల్లేపల్లి డివిజన్‌లో శుక్రవారంర అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంకు సంబంధించిన క్యాలండర్‌ను డివిజన్‌లోని పలు బస్తీల్లో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరు పవన్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో 400కు పైగా సీట్లతో మరోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోది అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నేతలు ఎం. చంద్రశేఖర్,లక్ష్మణ్, గణేష్, మధు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ హై స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో నిర్వహించిన నేతాజీ హై స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ ఎంతో కీలకమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళల పట్ల అభిరుచిని పెంపొందించుకొని తమకు తామే సాటి అనే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్ జ్ఞాన్ గ్రూప్స్ అధినేత మల్లేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు మహేష్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మి నారాయణ, నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృఎద్ధి కార్యక్రమాలను చేపడుతు ముందుకు సాగుతున్నామని, ప్రజలు తమ దృఎష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృఎషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. అలాగే పలు శుభకార్యాలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అధికా రులతో ఫోన్లో మాట్లాడుతూ కాలనీలలో పెండింగ్లో ఉన్న పనులను త్వరిత గతిన వూర్తి చేసి నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలని అదేశించారు.

## అంబర్‌పేట్ శంకర్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంఘ సేవకుడు అంబర్‌పేట్ శంకర్ 69వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం త్రిశూల్ గ్రాండ్ కన్‌వేన్షన్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,ఉపాధ్యక్షులు వై.శ్రీనివాస్, సంపత్ ముదిరాజ్,నరేష్, శేఖర్,రాజరామ్‌లు ప్రత్యేకంగా అంబర్‌పేట్ శంకర్‌ను మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి,జన్మదినోత్సవ వేడుకలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టరేట్‌లోని లీగల్ సెల్‌లో డిప్యూటీ తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన లా ఆఫీసర్ వీరభద్రాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల్లో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపైన శుక్రవరం జిల్లా కలెక్టరేట్‌లోని లీగల్ సెల్ విభాగంలో లా ఆఫీసర్ వీరభద్రాచారి ఆధ్వర్యంలో అన్ని మండలాల డిప్యూటీ తహసిల్దార్లతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టు కేసులపై సంబంధిత మండలాల డిప్యూటీ తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్దను తీసుకుని, కోర్టు కేసుల్లో విజయం సాధించడంలో వ్యవహారించవల్సిన తీరు తెన్నులు చేపట్టవల్సిన బాధ్యతల గురించి ప్రత్యేకంగా లా ఆఫీసర్ వారికి తగిన హితోపదేశం చేశారు. కోర్టులో పెండింగ్‌లోనున్న ప్రభుత్వ స్థలాలపైకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,కోర్టు కేసులు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చేవిధంగా తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## సంజయ్‌నగర్ బస్తీ దవాఖానాలో ఎల్.సి.డి.సి. కార్యక్రమంకు విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ సంజయ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో శుక్రవారం ఎల్.సి.డి.సి. కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం పన్నీపురా యు.పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డా. పూర్ణిమ ఆధ్వర్యంలో, జి.డి. నాయుడు పర్యవేక్షణలో లెప్రసీ పాజిటివ్ కేసుకు సంబంధించి స్థానికులకు తగిన అవకాశ కల్పించారు. అనంతరం పలువురికి తగిన వైద్య సేవలు అందించడం జరిగిందని,ఎల్.సి.డి.సి. కార్యక్రమంకు స్థానిక ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని జి.డి. నాయుడు,మెడికల్ ఆఫీసర్ డా. పూర్ణిమలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఏ.ఏన్.ఎం. అమ్మాజీ,ఆశా వర్కర్ పునీతా,జయశ్రీ,లక్ష్మిబాయి, స్వాతిలు పాల్గొని కార్యక్రమాన్ని చేపట్టారు.



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని జ్యోతిరావు పూలే ప్రజా భవన లోనీ వారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ,కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)

## తప్పుడు స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం మానుకోవాలి

### పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్: హరీష్ రెడ్డి రాజీనామా చేసింది జిల్లా అధ్యక్ష పదవికి, బిజెపి పార్టీకి కాదని కాంతారావు లెటర్ ని సరిగా చదువుకోవాలని, తప్పుడు స్టేట్మెంట్ లు ఇవ్వడం మానుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పట్లోళ్ళ సాయినాథ్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రెడ్డి వేరే పార్టీకి మారుతున్నారని నీకు చెప్పాడా? అని ప్రశ్నించాడు. నువ్వే సృష్టించి స్టేట్మెంట్ లు ఇవ్వడం కాదు, నీ స్థాయికి తగ్గట్టు స్టేట్మెంట్ లు ఇవ్వడం తెలుసుకోవాలన్నారు. కుకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పదవి ఎవరు ఇచ్చారు, ఒకసారి ఆఫీసియల్ గా డిక్లేర్ చేసిన లెటర్ ఉంటే చూపించుమంటూ మండిపడ్డారు. మొన్నటి ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో జనసేన కు టికెట్ ఇచ్చినందుకు నువ్వు పార్టీకి రాజీనామా చేసావు గుర్తుందా! అంటే నువు కూడా పార్టీ మారినట్లేనా! ఆ ఎలక్షన్ లో నువ్వు ఎవరికి పని చేసావో నియోజకవర్గంలో నాయకులకు, కార్యకర్తలకు బాగాతెలుసు అని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఫోటో పెట్టని మీరు కూడా అసలు బిజెపి నాయకులేనా? బిజెపి పార్టీ పేరు పైన నీవు చేసిన అరాచకాల భాగోతం పార్టీలో పెద్ద మనుషులందరికి తెలిసిందేనని అన్నారు. ఒకరిని అనడం కాదు ఇంత వరకు ఏ బాధ్యత కూడా నీకు పార్టీ ఎందుకు ఇవ్వలేదో తెలుసుకో.. ఒకరోజు కూడా కార్యకర్తల బాగోగులు చూసుకొని నీవు, కార్యకర్తలని చీడపురుగులా చూసే నువ్వు మాట్లాడుతున్నావా! ఈ రోజు జిల్లాలో బిజెపి పార్టీ ఇంత గొప్ప గా ఉందంటే అది హరీష్ రెడ్డి, కార్యకర్తల కష్టమేనని, ఇంకోసారి వ్యక్తుల గురించి మాట్లాడేటపుడు జాగ్రత్తగా మాట్లాడాలన్నారు.

## ప్రముఖ చిత్రకారుడు 'విజయ్‌కుమార్' చిత్రకళా ప్రదర్శన నేడు




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ః బరోడా ఎంఎస్ యూనివర్సిటీలో బ్యాచులర్, మాస్టర్ డిగ్రీని(1983-85) ఆర్ట్‌లో పూర్తి చేసారు ప్రముఖ సృజనాత్మక చిత్రకారుడు యు. విజయ్‌కుమార్. 1975 తెలుగు ప్రపంచ మహా సభల నుండి ప్రారం భమైన విజయ్ కుమార్ చిత్రకళాప్రస్థానం దేశ వ్యాప్తంగా విస్త రిం చింది. హైదరాబాద్‌తో పాటు ఆర్ట్‌షోలు న్యూఢిల్లీ, ముంబై, కోల్ కతా, పూణే, వడోదరలో నిర్వహించి కీర్తిపొందారు., రాష్ట్ర,కేంద్రప్రభుత్వాల నుండి, వివిధ ఆర్ట్‌సంస్థల నుండి పలుప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. తపస్‌లో తన ఆర్ట్‌స్టూడియోతో విజయ్‌కుమార్ తన సృజనాత్మక ,కళాప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.నేడు ఆర్ట్ షోః చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ రోడ్ నెంః1, కావూరి హిల్స్,మాదాపూర్‌లో ప్రముఖ చిత్రకారుడు యు. విజయ్‌కుమార్ చే నేడు ఆర్ట్‌షో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మార్చి16-22 వరకు ప్రతిరోజు ఉ.11-రా. 7వరకు నిర్వహించనున్నారు. 94408 31897 మరిన్ని వివరాలకోసం సంప్రదించవచ్చు. సాలార్జంగ్ మ్యూజియం పూర్వడైరెక్టర్ డా.నాగేందర్‌రెడ్డి, ప్రకాశ్ బాల్ జోష్(రచయిత, చిత్రకారుడు), ఆనంద్ గడప(క్రిటిక్)లు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు విజయ్‌కుమార్ ఈ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

# భువనగిరి నుంచి పోటీ చేస్తా అవకాశం కల్పించండి



### కాసోజు శంకరమ్మ విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమరవీరుల కుటుంబాల తరవున లోక్సభ ఎన్నికల్లో భువనగిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కాసోజు శంకరమ్మ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గన్ పార్క్, అమరవీరుల స్తూపం వద్ద తొలితరం అమరులకు, మలిదశ ఉద్యమ అమరుడు, కుమారుడు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. శ్రీకాంతాచారి తెలంగాణ కోసం 2009లో ప్రాణాలు అర్పించి, నేటికీ 14 సంవత్సరాలు గడిచాయని గుర్తు చేశారు. తన స్వార్థం కోసం, తన కుటుంబం కోసం తన కుమారుడు చనిపోలేదని ఆవేదన చెందారు. తన బిడ్డతో పాటు తెలంగాణ కోసం 1200 మంది బిడ్డలు అమరులయ్యారని చెప్పారు. వీరందరి కుటుంబాల ఆకాంక్షలు నెరవేరాలంటే తాను చట్టసభల్లోకి ప్రవేశించాలని అన్నారు. గత 14 సంవత్సరాలుగా తనకు అన్యాయం జరుగుతున్న విషయం తెలంగాణ ప్రజలందరుకు తెలుసునని అన్నారు. ఈ దఫా నైనా తనకు తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటిస్తే చట్టసభల్లోకి వెళ్తానని అన్నారు. తన ఆకాంక్షను బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వానికి తెలిపానని, దానికి వారు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. లేకుంటే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరైనా.... తనను భువనగిరి అభ్యర్థిగా ప్రకటించిన బరిలో నిలుస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబంలో ఒక సభ్యురాలుగా తనను భావించి తనకు మద్దతు తెలపాలని వెల్లడించారు. ఏ పార్టీ తనకు అవకాశం కల్పించని ఎడల... స్వతంత్ర అభ్యర్థిగా సైతం బరిలో నిలిచేందుకు తాను సిద్ధమయ్యానని పేర్కొన్నారు. తనకు ఆర్థిక బలం లేకున్నా, తెలంగాణ ప్రజల బలం పుష్కలంగా ఉందని, వారి తరువున లోక్సభ బరిలో నిలిచేందుకు, గెలిచేందుకు తనకు మెండైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ ఎన్నికల్లో గెలిచి చట్టసభల్లోకి ప్రవేశిస్తేనే తెలంగాణ అమరవీరుల ఆత్మ శాంతిస్తుందని ఆవేదనతో అన్నారు. తెలంగాణ బిడ్డల మరణాన్ని తట్టుకోలేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనీయమ్మకు తామంతా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్న నేపథ్యంలో, తన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగాణ గడ్డపై రెపరెపలాడేలా చేయాలని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కలు తనకు అండగా నిలబడి ఈ ఎన్నికల్లో అమరుల కుటుంబాల ప్రతినిధిగా తనను లోక్ సభకు పంపాలని శంకరమ్మ గద్గద స్వరంతో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ నరసింహారావు, ఉద్యమకారులు సంతోష్, వసంత, నరసింహాచారి, శివ వాత్సల్య, సునంద, మణికంఠ చారి, వీరాచారి, వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

## అనుముల శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :నల్లగొండ జిల్లా లోని తన స్వగ్రామమైన గుండ్రాంపల్లి గ్రామంలో స్నేహితుల తో కలిసి 2006 సంవత్సరం లో గ్రామ గ్రంథాలయం నెలకొల్పారు. అదే స్పూర్తితో ఉభయ తెలుగు రాష్ట్రాలలో ,కడప, చిత్తూరు, సూర్యపేట, నల్లగొండ, కరీంనగర్ మొదలైన జిల్లాలలో పలు గ్రామాలలో గ్రంథాలయాలను ప్రారంభించడానికి కృుషి చేశారు.సేకరించిన పుస్తకాలను అనేక గ్రంథాలయాలకు బహూకరిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా చేసిన కృుషిని గుర్తించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు 2022 సంవత్సరానికి గాను కీర్తి పురస్కారాన్ని మార్చి 21 ,2024 న నాంపల్లి లోని యూనివర్సిటీ లో ప్రదానం చేయనున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 25మంది లైబ్రరీ స్టుడెంట్స్! ః లైబ్రేరియన్ జీ.మంజుల వాణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీఎల్‌పీకాలనీ (డీడీకాలనీ) హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ పరిధిలోని శాఖాగ్రంథాలయంలో సుమారు 25మందికి పైగా ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈమేరకు లైబ్రేరియన్ జీ.మంజుల వాని ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలు పొందిన గ్రంథాలయంలో చదువుకున్న నిరుద్యోగు యువతీ యువకులు వీరే-ఆర్. గిరిబాబు (గ్రూప్4), ఆర్.వెంకటేశ్(పోలీసు కానిస్టేబుల్), సాయిదీపక్(ఫైర్ కానిస్టేబుల్),చాణిక్య(సివిల్ కానిస్టేబుల్), శివకుమార్(పోలీసు కానిస్టేబుల్),అశోక్ చక్రవర్తి(సివిల్ కానిస్టేబుల్),ఇమ్రాన్(సివిల్ కానిస్టేబుల్), అప్సర(సివిల్ కానిస్టేబుల్), మహేశ్(పోలీసు కానిస్టేబుల్), వెంకన్న(పోలీసు కానిస్టేబుల్),పరమేశ్(ఏఆర్ కానిస్టేబుల్), మహేశ్(సివిల్ కానిస్టేబుల్), కుమారి(స్టాఫ్ నర్స్),రజిత(స్టాఫ్‌నర్స్),పద్మ(స్టాఫ్ నర్స్), యశ్వంత్ (స్టాఫ్‌నర్స్), దుర్గ(స్టాఫ్ నర్స్), పి.నరేశ్(రైల్వేగూడ్స్,గార్డ్స్),రవి(రైల్వే),నవీన్(ఎస్ఎస్‌సీ)

## 30న బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయనములు


వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ వటువులకు ఈనెల 30వ తేదీన సామూహిక ఉప నయనములు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణ తెలియజేశారు. వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉదయం 6.45 గంటలకు జరుగనున్న ఈ ఉప నయనముల కార్యక్రమ పూర్తి వివరాలకు 9848224586, 9652236673, 6302454218 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా : కె యం ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కె.యం ప్రతాప్ అన్నారు. 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో, శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించమని శుక్రవారం దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం ప్రతాప్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గతంలో కూడా వినాయక్ నగర్ ని అభివృఎద్ధి పరిచామన్నారు. వినాయక్ నగర్ ఆలయ కమిటీ వారికి, సంక్షేమ సంఘం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ ఆలయ కమిటీ సభ్యులు నర్సింగరావు, నదీమ్రాయి, యాదగిరి, వెంకటయ్యా, చంద్రయ్యా, సుధాకర్, నందు సింగ్, మురళి, పాండు, నాగరాజు, అనంతయ్యా తదితరులు పాల్గొన్నారు.

# పావురాల సందడి..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃకవి ఆర్ద్ర రాసిన కవిత.. ఆయన మాట ల్లోనే... నీలాకాశంలో అలల్లా ఎగిరివచ్చే పావు రాలు...అవి కను రెప్పలపై వాలి నిదురను పట్టుకొస్తాయా..దేహంపై వాలి ఆత్మను ఎగురేసుకు పోతాయా.. మనసుపై వాలి ప్రేమను చిగురి స్తాయా..చైతన్యంపై వాలి జీవితాన్ని వెలుతురు చేస్తాయా.. నీలాకాశంలోఈదులాడుతూ సాగే ఈ పావురాలుఏం మోసుకొస్తాయో..ఏ వానలు..ఏ కలలు కురిపిస్తాయో...!!'ఆర్ద్ర'

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కల్వర్టు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంవు సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాలువ నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం పడిన ప్రతిసారి స్థానికులు, వాహనదారులు వరద ముంవు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో చిన్న వర్షానికే లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో మునిగిపోతుందని, ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ తో పాటు వరద నీటి కాలువ నిర్మాణ పనులను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, నాణ్యత లో రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్ట్ నిర్మాణ పనులపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులో కి వస్తే దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న వరద ముంవు సమస్య నుంచి స్వాంతన లభిస్తుందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, రహదారుల విస్తరణ చేపడుతూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్ ,ఈఈ కె వి ఎస్ రాజు, డీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.రాంబాబు కు ప్రభుత్వరంగ కార్మిక సంఘాల ఆత్మీయ సత్కారం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్థానిక ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం, హిమాయత్నగర్లో ప్రభుత్వ కార్మిక సంఘాల నాయకులు యునైటెడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ (యుఎఫ్పియు) ఆధ్వర్యంలో బి.ఎస్.రాంబాబు కార్యదర్శి, ఎఐబిఇఎ గారికి బ్యాంక్ ఉద్యోగుల 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం సందర్భంగా ఆత్మీయ సత్కారం చేశారు. 01.11.2022 నుండి దాదావు 8 లక్షల బ్యాంకు ఉద్యోగులకు 17% వేతనాలు ఇతర అలవెన్సుల పెంపుతో పాటు లీవులు, ఎల్ఎఫ్సి తదితర అంశాలలో మెరుగుదలతో 8.3.2024నాడు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) మరియు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్బియు) మధ్య ముంబాయిలో వేతన ఒప్పంద సవరణ జరిగినది. 4.5 లక్షల బ్యాంక్ పెన్షనర్లకు మరియు ఫ్యామిలీ పెన్షనర్లకు కూడా వారి కేడర్ స్థాయి మరియు పదవీ విరమణ తేదీని బట్టి కనీసం రూ.1500ల నుండి రూ.7వేల వరకు ప్రతినెలా 01.11.2022 నుండి చెల్లించేలా అంగీకరించటమైనది. బ్యాంక్ ఉద్యోగులు ఒక్క రోజు కూడా సమ్మె చేయకుండా అతి తక్కువ వ్యవధిలో ఈ వేతన ఒప్పందం చేసుకోవటంలో ఎఐబిఇఎ కృాఎషిని కార్మిక సంఘాల నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.రమణ కన్వీనర్ యుఎఫ్పియు, వి.యస్.బోస్ కో ఆర్డినేటర్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్, పి.సురేష్ ఉపాధ్యక్షులు సిసిజిఇడబ్ల్యు, బి.చంద్రయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ (ఎఐడిఇఎఫ్), రఘునాథన్ జోనల్ సెక్రెటరీ, పి.మహేష్, జాయింట్ సెక్రెటరీ (ఎఐఎల్ఐసిఇఎఫ్), యం.శివశంకర్ రీజినల్ సెక్రెటరీ (జిఐఇఎఐఎ), వి.వి.దుర్గారావు సెక్రెటరీ (ఎఐఎన్ఎండిసిఇఎఫ్), జి.ఎస్.శాస్త్రి, సి.ఎన్.నాయుడు, ఎస్.ఎ.నాయుడు (ఎన్ఎఫ్పిఇ) కె.వి.రావు సెక్రెటరీ (ఓడిఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - కళాకారులకు పని కల్పిద్దాం

**● ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాను సందర్శిద్దాం ● నాణ్యమైన వస్త్రాలు, వస్తువులను కొనుగోలు చేద్దాం ● హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ అద్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅందానికి, దర్పానికి, హుందాతనానికి ప్రతీక అయిన చేనేత వస్త్రాలను ఆదరించి ధరించడం ద్వారా చేనేత వృత్తిని కాపాడడంతో పాటు కళాకారులకు పని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్లు తెలిపారు. ఎంతో మంది కళాకారులు తమ నైపుణ్యంతో తయారు చేసిన చేనేతవస్త్రాలతో పాటు హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు దేశ వ్యాప్తంగా ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల వస్తువులను తయారు చేస్తున్న కళాకారుల నైపుణ్యానికి నిలువుటద్దంగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్లో మేళా నిలుస్తుందని వారు వెల్లడించారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రోడ్డులోని వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైన ర్ శారీస్, కాంతా వర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్ డిజైనర్ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర వివిధ రకాలైన బ్రాండెడ్ దస్తువులు, వస్తువులు ఆల ఇండియాహ్యాండ్లూ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలలో ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని వనస్థలిపురం, హయత్నగర ఎల్బీనగర్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్లు పేర్కొన్నారు.

# 'ఆటుపోట్ల కావేరి' ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః ప్రసిద్ధ ఆంగ్ల రచయిత్రి కాబేరి ఛటోపాధ్యాయ ఆత్మకథ–'పీపింగ్ త్రూ మై విండో' పుస్తకం తెలుగు అనువాదం 'ఆటు పోట్ల కావేరి' పుస్తకాన్ని ఆచార్య యస్వీరామారావు ఆవిష్కరించారు. తెలుగు అనువాదాన్ని ఆచార్య వెలుదండ నిత్యానందరావు అందించారు. .డా.వై.రామకృష్ణారావు,ఆచార్య పి.లక్ష్మీనారాయణ,కొండపల్లి నీహారిణి,డా.రేచర్ల శ్రీలక్ష్మి,ఆచార్య డీకే మూర్తి,కస్తూరి మురళీకృష్ణ అతిథులుగా హాజరయ్యారు. ఆంగ్ల రచయిత్రి కాబేరి ఛటోపాధ్యాయ ఈ ఆవిష్కరణకు హాజరుకావడం విశేషం.ఆచార్య నిత్యానందరావును అతిథులు ప్రశంసించారు

# ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

**ఎంపి నిధులతో బోర్లు వేయించిన జక్కిడి ప్రభాకర్రెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరి తపించే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్ఛార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని సహభావన టౌన్ షిప్లో మాల్కాజ్గిరి మాజీ ఎంపి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎంపి నిధులతో సి బ్లాక్ ప్రజల నీటి సరఫరా కోసం జక్కిడి ప్రభాకర్రెడ్డి రెండు బోర్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిదుల నుండి 6 లక్షల రూపాయల వ్యయంతో 8 వంతల ఫీట్ల లోతు గల రెండు బోర్లు వేయించామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కాలనీల వాసులు నీటిని పొదుపు వాడాలని ఈ సందర్భంగా జక్కిడి కోరారు. ఈ కార్యక్రమంలో సి బ్లాక్ ప్రసిడెంట్ ప్రీనివాస్, కార్యదర్శి వెంకన్న, మునిందర్, సరోజ్, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు చీరంజీవి, డిసిసి కార్యదర్శి జాలె వెంకట్రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, రమేష్, గిరి, చంద్రశేఖర్, ఆంజనేయులు, విఠల్రెడ్డి, అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్లో స్వచ్ఛత వైపు ఒక అడుగు




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్వచ్ఛత వైపు ఒక అడుగు కార్యక్రమం ఇందిరానగర్ లో నిర్భహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఇందిరానగర్ అధ్యక్షులు మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా మెడికల్ ఆఫీసర్ రజనీకాంత్, ఏఈ స్మృ, కాంగ్రెస్ స్థానిక నాయకులు బాబా గౌడ్. శ్యామ్ నాయుడు, శంకర్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సింటిలేషన్ 2కె24లో సాంప్రదాయ దుస్తుల్లో
# వివిఎన్ఆర్ విజెఐఈటిలో విద్యార్థుల సందడి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సింటిలేషన్ 2కె24 పేరిట కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఎథ్నాక్ డే సందరభంగా విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయక దుస్తుల్లో సందడి చేశారు. అనంతరం ర్యాంప్ వాక్ చేసిన విద్యార్థుల నుంచి న్యాయనిర్ణేతలు మిస్టర్ సింటి అండ్ సింటి పేరిట విజేతలను ఎంపిక చేశారు. కళాశాల మ్యూజిక్ క్లబ్ క్రసండో సభ్యులు తమ సంగీతంతో ఆహుతులను అలరించారు. కొంచెం హట్ కే చిత్ర బృఎందం నుంచి మనోజ్ ది స్పిరిట్ ఆఫ్ హటకే గీతాలపన చేశారు. బ్యాండ్ ఎలిజియం సంగీత కార్యక్రమం తో గాయకుడు దిన్ కర్ బృ ఎందం మరింత ఉత్సాహాన్ని నింపి ఈ కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. పొటెల్ చిత్ర బృ ఎందం పాల్గొని రాబోయే తమ చిత్రాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు.







## కవిత అరెస్ట్ అప్రజా స్వామికం
### ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :కవిత అరెస్ట్ అప్రజా స్వామికం అని మహేశ్వరం నియోజకవర్గం బి అర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే కవిత పేరును చేర్చి వేధింపులు గురి చేస్తుందని అన్నారు. సోదాలు చేస్తానని చెప్పి అరెస్ట్ చేయడము దారుణమని అన్నారు. కోర్టులో కేసు నడుస్తున్న అరెస్టు చేయకుడదు అని ఉన్న , కేంద్రం ఒత్తిడితోనే అరెస్టు పర్వానికి తేరలేపరని అన్నారు. అరెస్టుతో బిజెపి రాష్ట్రంలో రెండు, మూడు ఎంపీ సీట్లు సాధిస్తాం అనే ఉద్దేశంతోనే ఈ చర్యలకు పూనుకుందన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ ఇలాంటి నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ప్రజాక్షేత్రంలోని వీరి బాగోతంను ఎండగడతామని తెలిపారు.

### అణగారిన వర్గాల అభ్యు న్నతికి కృషి చేసిన యోధుడు కాన్షీరామ్
**-సిఎల్. యాదగిరి**




అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: బడుగు, బల హీన, అణగారిన వర్గాల అభ్యు న్నతికి తన తుదిశ్వాస వరకు పోరాడిన గొప్ప బహుజన యోధుడు కాన్షీరామ్ అని అణగారి న ప్రజల హక్కుల పోరాట కమిటి అధ్యక్షుడు సిఎల్. యాదగిరి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షి రాం 90 వ జయంతిని శుక్రవా రం పాత అల్వాల్ అంబే ద్కర్ నగర్ కాలనీలో అణగారిన ప్రజల హక్కు ల పోరాట కమిటి, తెలం గాణ అం బేద్కర్ యువ జన సంఘాల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సిఎల్.యాదగిరి మాట్లా డుతూ..ఎన్నో ఏళ్లుగా, తరతరాలుగా మానవ హక్కులకు దూర మైన పీడిత జనులను విముక్తి చేయ డానికి బాబా సాహే బ్ బిఆర్ అంబేద్కర్ తన జీవితాంతం కృఎషి చేశారని కొని యాడారు. ఆయన వారసత్వాన్ని అంది పు చ్చుకొని తుదిశ్వాస వరకు పోరా డిన గొప్ప యోధుడు కాన్షీరామ్ అన్నారు. ఈ కార్యక్రమం లో అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి ప్రధాన కార్యదర్శి, జి. రాజయ్య, ఉపాధ్యక్షుడు రైల్వే బాల రాజ్, కార్యద ర్శి బోరింగ్ సురేష్,శంకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ పిల్లలలో ప్రమాదకమైన స్థాయిలో పెరుగుతున్న నిద్ర రుగ్మతలు

**30% కంటే ఎక్కువ : అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ నివాస్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతీయ పిల్లలలో ప్రమాదకమైన స్థాయిలో పెరుగుతున్న నిద్ర రుగ్మతలు 30% కంటే ఎక్కువ మంది పిల్లలు అస్థిరమైన నిద్రను పొందుతున్నారని అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ జక్కా అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ సందర్భంలో మాట్లాడుతూ 28% మంది నిద్ర లేమితో బాధ పడుతున్నారు.నిద్ర సమస్యలను నివేదించే తల్లిదండ్రులపై చెర్విన్ , ఇతరులు అభివృఎద్ధి చేసిన పీడియాట్రి స్లీప్ ప్రశ్నాపత్రాన్ని () ఉపయోగించి మరింత అంచనా వేశారు. సర్వే చేసిన తల్లిదండ్రులలో 30.1% మంది నిద్ర సమస్యలు నివేదించారు.అదనంగా, కొవిడ్ -19 మహమ్మారి 11.5% మంది పిల్లల నిద్ర విధానాలను మార్చింది. అదికాకుండా నోటి శ్వాస (8.3%), బ్రక్సిజం (7.3%), నిద్రలో మాట్లాడటం (7.1%), గురక (6.7%), విరామం లేని నిద్ర (5.1%), పీడకలలు (4.8%), పక్క తడపటం ( బెడ్వెట్టింగ్) (4.3%), డిలేడ్ స్లీప్-వేక్ ఫేజ్ డిజార్డర్ (2.3%), ప్రవర్తనాపరమైన నిద్రలేమి (2.3%), స్లీప్ టెర్రర్స్ (1.6%), రాత్రిపూట కాళ్ల నొప్పులు (1.6%) మరియు గందరగోళ ఉద్రేకాలు (1%). అన్ని వయసుల వర్గాలకు సంబంధించిన సాధారణ రోగ నిర్ధారణలలో ఉన్నాయన్నారు.హైదరాబాద్ - ఆధునిక ప్రపంచంలో అనేక కారణాల చేత పిల్లల్లో నిద్రలేమి అనేది వాస్తవంగా మారుతుంది. 'భారతీయ పిల్లలలో నిద్ర రుగ్మతల' వాస్తవికతను అధ్యయనం చేయడానికి భారతదేశంలోని 10 ఆసుపత్రులలో మల్టీసెంటర్ అధ్యయనం నిర్వహించబడింది. భారతదేశంలోని 1-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల నిద్ర విధానాలను అర్థం చేసుకోవడానికి, అనారోగ్యాలు, ఇమ్యునైజేషన్ కోసం మైనర్ల పై అధ్యయనం చేసి పలు ఆసుపత్రులను సందర్శించి పరిగణలోకి తీసుకున్నారు.

### శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కృఎష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల లో ప్రీ ప్రైమరీ విభాగానికి చెందిన యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ శిరీష శంకర్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి చిట్టి పొట్టి మాటలతో ఉపన్యాసం, బుడిబుడి నడకలతో నాట్యాన్ని ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి , ఉపాధ్యాయిని- ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### 'మానవజాతి మనుగడకే ప్రాణం పోసింది మహిళ'



ముషీరాబాద్,మేజర్న్యూస్ : అనునిత్యం పూజింపతగ్గ మహిళామూర్తులకు ఉమెన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను ప్రదానం చేసారు.'కళానిలయం' సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు ఏ.సురేందర్,పుష్పలతల ఆధ్వర్యంలో ఈ కాక్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. ముఖ్యఅతిథులుగా సముద్రాల వేణుగోపాలాచారి, లలిత సంగీత గాయని భీమన్నసాహితీనిధి ఛైర్మెన్ హైమవతి భీమన్న,సుసర్ల మణి పాల్గొన్నారు. వైయస్ఆర్ మూర్తి,వీరభోగవసంతరాయలు అతిథులుగా పాల్గొన్నారు.సునీతా మహేందర్రెడ్డి, డా.జ్యోతి కాకుమాను, అభిన య,మంజూష,కళాంజలి ప్రార్థిని(నటి,నర్తకి,జబర్దస్త్ ఫేమ్)తో పాటు 22మంది ప్రతిభావంతులను సత్కరించారు.మానవజాతి మనుగడకే ప్రాణంపోసింది మహిళ -శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది.

## వేవేల గోపెమ్మల...స్వరవిహారం...!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : వేవేల గోపెమ్మల, నిన్నుకోరి వర్ణం, సిరిమల్లెనీవే , రామచిలుకా పెళ్ళికొడుకెవరే, జగడ జగడ చేసేస్తాం....అంటూ సినీసింగీ విభావరిని 'స్వరవిహారం' కళా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు శ్రీరాం ద్రోణం రాజు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో నిర్వహించారు.డా.వంశీరామరాజు, సీహెచ్.త్రినాథ్రావు, డి.నాగేందర్,హనుమాండ్ల అరుణ, చల్లాసౌభాగ్యలక్ష్మిలు అతిథులుగా హాజరయ్యారు. శ్రీరామ్ ద్రోణం రాజు తో పాటు బీవీఎస్ రామకృష్ణ. మణిబాబు, లక్ష్మిభారతి, పి.రమాదేవి, సీత గరిమెళ్ళ, పి.అన్నపూర్ణలు పాటలను మధురంగా ఆలపించారు.సందడిగా జరిగిన స్వరవిహారం గానాల విందు రుచి బావుందని వంశీరామరాజు అభినందించారు.కార్డు,బేనర్ డిజైనతో పాటు కార్యక్రమ డిజైన్ ఆకట్టుకుందని వంశీ ప్రశంసించారు. స్వరవిహారంలో శృతికలిపిన గాయనీ గాయకులకు శ్రీరామ్ ద్రోణం రాజు కృతజ్ఞతలు తెలిపారు. అభినందించారు.

# సీఎం సారూ.... వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయరా

● రాష్ట్రంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెరలను మరిచిన ప్రభుత్వం.. ● 2023 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ... ● నేడు వడ్డెర కార్పొరేషన్ లో రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో వడ్డెరలు...





మల్కాజిగిరి,మేజర్ న్యూస్; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులాన్ని కార్పొరేషన్ లో చేర్చకుండా వివక్షత చూపడం పట్ల వడ్డెర కులస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర కోశాధికారి గండికోట కుమార్ అధ్యక్షతన మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలిలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచారని నేడు కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా మరవడం ఏంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాల పాలనలో వడ్డెర కులాన్ని కి ఎలాంటి కార్పొరేషన్ మరియు కులానికి సంబంధించిన నిధులు కూడా కేటాయించకపోవడంతో ప్రభుత్వంపై విసుకు చెంది కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని లక్ష్యంతో ప్రతి ఒక్క వడ్డెర బిడ్డ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అండగా నిలిచింది, కానీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలో భాగంగా వడ్డెర కార్పొరేషన్ ఇస్తానని మేనిఫెస్టో పెట్టడం చాలా హర్షినియంగా భావించాము, మొన్న జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం లో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాని మర్చిపోవడం అనేది చాలా బాధాకరమని అన్నారు..

**★వడ్డెర కులం పట్ల వివక్షత ఎందుకో★....** వడ్డెర కులానికి సంబంధించిన కార్పోరేషన్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి మా యొక్క కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్నికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రజల తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎత్తరి గణేష్, వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర వైస్ చైర్మన్,కుంచవు దేవరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి బిక్షం, శివరాత్రి వెంకటేష్, వరికుప్పల శ్రీశైలం, రాష్ట్ర కార్యదర్శులు శివరాత్రి తిరుపతి,వరికుప్పల మల్లేష్, గుర్రం శ్రీనివాస్,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఓల్లెపు సాయికుమార్ ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గిరి శెట్టి రాజు,మరియూ దండగుల వెంకటరమణ, ముద్దంగుల చెన్నయ్య, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు.

# 3 నెలల జీతాలు చెల్లించకపోతే మార్చి 22 నుంచి నిరవధిక సమ్మె

● ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్ ● ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేసిన యూనియన్ ప్రతినిధులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ (ఎన్హెచ్ఎం)లో పనిచేయుచున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గీతాలు వెంటనే చెల్లించకపోతే ఈనెల 22 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ తెలియజేశారు. శుక్రవారం కోఠి లోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కిందిస్థాయి ఉద్యోగులు అయినటువంటి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మూడు నెలల (డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి) వేతనాలు వెంటనే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా కోరారు. కార్మికులకు రావలసిన 7 నెలల పి.ఆర్.సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల 1వ తేదీన కాంట్రాక్టు ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించలనీ , లేని పక్షంలో ఎన్ హెచ్ ఎం విధులు బహిష్కరిస్తామని 22 మార్చి 2024 నుంచి తెలంగాణలో ఎన్. హెచ్.ఎం. ఉద్యోగులు నో వర్క్ నో పే కార్యక్రమము నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా మాట్లాడుతూ గతంలో విడుదల చేసినటువంటి 510,730 జీవోలలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోయే పి ఆర్ సి లో కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం డైరెక్టర్ ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏనేమ్స్ యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ జె పద్మ, జయమ్మ , సునీత, స్వాతి ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ సుమన్, నరసింహ , తదితరులు పాల్గొన్నారు...

# నీలం శ్రీలతకు సమాజసేవకు 'వివేకానంద స్ఫూర్తిపురస్కారం' ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ : నీలం శ్రీలత నర్సింహాముదిరాజ్–సమాజసేవ కురాలు,తెలంగాణ ఫిషర్స్ సొసైటీ అధ్యక్షురాలు(మత్స్యశాఖ ఇన్‌ఛార్జ్,పటాన్‌చెరువు, జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా)–స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం పొందారు. భీమన్నసాహితీనిధి అధ్యక్షురాలు హైమవతి భీమన్న,బీఆర్ఎస్ నేత సముద్రాల వేణుగోపాలాచారి ముఖ్యఅతిథులుగా హాజరై నీలంను ప్రశంసించారు. ఈ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది. శ్రీలత పుట్టింది కర్ణాటక. జిన్నారం మెట్టినిల్లు. నీలం శ్రీలతకు వికలాంగుల దినోత్సవ వేడుకల్లో ప్రజాసేవకు పురస్కారం అందుకున్నారు. మహిళాదినోత్సవం పురస్కరించుకుని సన్మానం, వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద పురస్కారం అందుకున్నారు. ఎస్.సరిత(కాజిపల్లి), ఎం.ఆర్తి(ఆర్ సీపురం)లకు సమాజసేవకుగాను పురస్కారాలను నీలంతో పాటు అందుకున్నారు.



# అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య

## వి. ఎస్. బోస్, సీపీఐ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

హైదరాబాద్, మేజర్న్యూస్ : బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి కి వస్తున్న నేపథ్యంలో కేవలం బీజేపీ కార్యకర్తలు మాత్రమే పాల్గొనే కార్యక్రమానికి, రాష్ట్రంలో ఉన్న యువజన సంఘాలను, ప్రజాస్వామిక వాదులను పోలీసుల ద్వారా అక్రమ అరెస్టులు, నిర్బంధాలను సృాఎష్టించడం దుర్మార్గమన్నారు. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.... కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న ఈ దేశంలో ఇలాంటి చట్టం తీసుకురావడం సరికాదని వారు అన్నారు. కేంద్రంలోని కాషాయ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ, లౌకిక విలువలకు తూట్లు పొడిచే వినాశకర చర్యకు పూనుకుందని. మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోదీ సర్కార్ మరో ముందడుగు వేసి లోక్ సభ ఎన్నికలకు ముందు పౌరసత్వ (సవరణ) చట్టం–2019ను అమలు చేస్తున్నట్లు ప్రకటించడం అహేతుకమైన చర్య అని వారు అభివర్ణించారు. సీ ఏ ఏ చట్టం 'వివక్షత'తో కూడినదని అన్నారు. మత–విభజన చట్టాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని వారు తెలిపారు. అమెరికా, యూరప్ దేశాలు సిఏఏ ను రద్దు చేయాలని సూచించినప్పటికీ మోడీ విరుద్ధంగా దేశ ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన నేతలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృాఎపాకర్, ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు పాల్గొన్నారు.

# చేవెళ్ళ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి సహకారంతో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



హైదరాబాద్, మార్చి 15, 2024: చేవెళ్ళ బీజేపీ లోక్‌సభ అభ్యర్థికొండా విశ్వేశ్వర రెడ్డి సహకారంతో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో ఏంసిఏం ఫంక్షన్ హాల్లో నేడు మెగా జాబ్ మేళా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళా కు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా లో ముఖ్యంగా మూడు కంపెనీలు పాల్గొన్నాయి. స్విగ్గి, ఎక్స్ప్రెస్ మరియు హంక్ కంపెనీ ల నుండి ప్రతినిధులు రావడం జరిగింది. వాళ్ళ కంపెనీ వర్క్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు రాజాచంద్ర గారు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎస్ రాములు గారి తో పాటు కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు. వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఈ జాబ్ మేళా నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ జాబ్ మేళా నిర్వహించడం పట్ల నిరుద్యోగ యువతి యువకులు మరియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చిలుక మదుసూదన్‌రెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టి.పి సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉదయం జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సిఎంను కలిసిన చిలుక పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అందరి ఆరాధ్య నేత, నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా చిలుక మధుసూదన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిహెచ్ఎంసిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

## జిహెచ్ఎంసిలో అమలవుతున్న పలు అభివృద్ధి, పథకాలు వివరించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగర అభివృాఎద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఆరు రాష్ట్రాలకు చెందిన ట్రైనీ ఐ.ఏ.ఎస్ లు బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేయడానికి జిహెచ్ఎంసి ని సందర్శించారు.ముస్సోరి లో ట్రైనింగ్ పొందుతున్న హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన 16 మంది ఐఏఎస్ లు రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి కి వచ్చారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో కమిషనర్ రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసి బెస్ట్ ప్రాక్టీసెస్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, సి అండ్ డి వేస్ట్ ప్రాసెసింగ్, చెత్త సేకరణ, జి.వి.పి, ఎలిమినేషన్, ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పి, టౌన్ ప్లానింగ్, ఇంటి నిర్మాణ అనుమతులు, యు.బి.డి ద్వారా చేపట్టిన గ్రీనరి, మోడల్ గ్రేవ్ యార్డ్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్, మోడల్ మార్కెట్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, లేక్స్ అభివృాఎద్ధి, పీఎం స్వానిధి, ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సిస్టం, వేస్ట్ రీసైక్లింగ్, నగర పౌరులకు అందిస్తున్న సేవలు, హరితహారం, నిధుల సమీకరణ, శానిటేషన్ ల పై వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... హైదరాబాద్ నగర అభివృాఎద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా రూపొందించే దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ప్రతిరోజు 4500 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల (సి అండ్ డి) ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ప్రతిరోజు 1500 మెట్రిక్ టన్నుల సి అండ్ డి సేకరణ చేస్తున్నట్లు వివరించారు. నగర అభివృాఎద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లైఓవర్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. జిహెచ్ఎంసిలో 6 జోన్లు, 30 సర్కిల్స్ ఉన్నాయని, ముఖ్యంగా జిహెచ్ఎంసి కి ఆదాయ వనరులు బిల్డింగ్ పర్మిషన్ లు, ఇంటి పన్ను, ప్రకటన లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా సమకూరుతుందని తెలిపారు. జిహెచ్ఎంసి లో శానిటేషన్ పనుల నిర్వహణ కోసం సుమారు 22 వేల మంది వివిధ కేటగిరి ఉద్యోగులు ఉన్నారని, వారికి ఉచిత హెల్త్ చెకప్ తో పాటు, ఈ ఎస్ ఐ, ఈ పి ఐ, భీమా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టిన నాలా అభివృాఎద్ధి పనుల చర్యలపై వివరించారు. జిహెచ్ఎంసిలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేసామని, వరదలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, ఈదురు గాలులకు చెట్లు విరిగినప్పుడు, భవనాలు కూలిపోయినప్పుడు, ఇతర ప్రమాదాల సమయంలో ఎన్ఫోర్స్ మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, బస్తీ దావఖానాల ద్వారా సేవలందిస్తున్నామని, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఫుడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలు, రోడ్ల నిర్వహణ పై వివరించారు. జిహెచ్ఎంసి లో ఐదు రూపాయల కే భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి రోజు 30 వేల భోజనాలు అందిస్తున్నట్లు తెలిపారు.బడ్జెట్ లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ గా కేటాయిస్తామని, అట్టి నిధులను పార్కుల నిర్వహణ, పచ్చదనానికి వినియోగిస్తున్నట్లు వారికి వివరించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ అడిగిన పలు అంశాలపై కమిషనర్ వారికి వివరించారు. హైదరాబాద్ నగరంలో చేపట్టిన వివిధ అభివృాఎద్ధి కార్యక్రమాలు, చేపట్టిన బెస్ట్ ప్రాక్టీసెస్ బాగున్నాయని ట్రైనీ ఐఏఎస్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ లు దుండిగల్, జవహర్ నగర్ లో గల సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, టీ-హబ్, ఇండస్ట్రీయల్ పార్క్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు రమేష్ ఆర్ దామోర్, దుని చంద్ రాణా, రోహిత్ జామ్ వాల్, దిశా ప్రణయ్ నాగ్ వంశీ, అనురాగ్ సక్సేనా, శుచి స్మిత సక్సేనా, అవినాష్ ప్రభాకర్ రావ్ పాతక్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పితాంబర్ దియోరే, ప్రకాష్ బాబురావు ఖాప్లీ, గోరక్ష మహాదేవ్ గదిల్ కార్, మకరంద్ ప్రహ్లాద్ దేశ్ముఖ్, మిలింద్ కుమార్ వామన్ రావు సాల్వే, సచిన్ కాలన్ ట్రే, ప్రియాంక గోస్వామి, పుఖ్ రాజ్ సేన్, ప్రకాష్ చంద్ర లు పాల్గొనగా, జిహెచ్ఎంసి అధికారులు ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఈ.ఎన్.సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, డాక్టర్ సునంద, వెటర్నరీ డిడి డాక్టర్ విల్సన్, ఎస్.డబ్లు.ఎం ఈఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నోవా జనరల్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### వేసవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

### సామాజిక వేత్త, వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు కార్పోరేట్ వైద్యాన్ని అదించాలనే సంకల్పంతో నోవా జనరల్ హాస్పిటల్ ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా వివిధ రకాల పరీక్షలను నోవా ఆసుపత్రి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నోవా మెడికల్ కాలేజ్ ఫౌండర్ చైర్మన్ డా. విజయనిర్మల కృష్ణారావు తెలిపారు. ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం నోవా మెడికల్ కాలేజ్ ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగే సామాజిక వేత్త డాక్టర్ మార్కండేయులు ముందుండి నగర శివారు ప్రాంతమైన కవాడుపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ దగ్గు జలుబు నుండి కాన్సర్ వరకు ప్రజలు ఆరోగ్యం పట్ల అవగాహన లేనందున అనారోగ్యానికి గురువుతన్నారన్నారు. ఏ రోగానికైనా సకాలంలో గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటె సమస్య త్వరగా తీరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారున. ఈ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ అలీ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నోవా మెడికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్ మార్కండేయులు, డాక్టర్ సయ్యద్ అలీ, మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ అమర్‌నాద్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ ప్రియ, చిట్టిబాబు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గ్లెనిగల్స్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమం

### - ఆందోళన కలిగిస్తున్న కిడ్నీ సంబంధ వ్యాధులు - ప్రత్యేక కిడ్నీ ప్యాకేజీ ప్రారంభించిన డాక్టర్లు



హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కిడ్నీ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించంతో పాటు వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ఈ సంవత్సరం అందరికి కిడ్నీ ఆరోగ్యం అనే థీమ్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించిన నేపద్యంలో శుక్రవారం వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా లక్టీకాపూల్లోని'గ్లెనిగల్స్ హాస్పిటల్స్ 'లో సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రదీస్ దేశ్పాండే, సీనియర్ కన్సల్లెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ కిడ్నీ ట్రాన్స్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్కుమార్ ఎట్టా, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ కిడ్నీ ట్రాన్స్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ వి.ధనలక్ష్మిల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. రోజు రోజుకు పెరుగుతున్న కిడ్నీ సంబంధ వ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కిడ్నీ ఆరోగ్యం పట్ల జాగ్రత్త పడాలని, మన శరీరంలో రక్తం నుంచి వ్యర్థాలను, అదనంగా ఉండే ద్రవాలను శుభ్రపర్చే కీలకమైన అవయవం కిడ్నీలు. కిడ్నీ సమస్యలు తలెత్తి పూర్తిగా పనిచేయకుండా పోతే తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. పౌష్టిక అహారం తీసుకోవడం, వ్యాయామం చేస్తూ ధూమపానానికి దూరంగా ఉండటంతో పాటు కిడ్నీ సంబంధ వ్యాధులను ముందుగానే గుర్తించిచికిత్స తీసుకోవడంతో కిడ్నీలను కాపాడుకోవచ్చని తెలిపారు.క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సికెడి) ప్రపంచ వ్యాప్తంగా. 850 మిలియన్ల మంది బాధపడుతున్నారని, 2019లో 3.1 మిలియన్లకు పైగా మరణాలకు సికెడి కారణమైందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలకు సికెడి 8వ ప్రధాన కారంణంగా మారింది. కిడ్నీ జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే కిడ్నీ సంబంధ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. యుక్త వయస్సులో వారు కూడా కిడ్నీ సంబంధ వ్యాధుల బారిన పడతుండటం ప్రస్తుతం అందోళన కలిగిస్తున్న అంశమన్నారు. సరైన సమయంలో సరైన చికిత్స తీసుకోకపోతే డయాలసిస్ బారిన పడటం ఆ తరువాత కిడ్నీ మార్పిడి ఒక్కటే పరిష్కార మార్గమని తెలిపారు. గ్లెనిగల్స్ హాస్పిటల్స్లో కిడ్నీ మార్పిడి శస్త్రవికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కిడ్నీ ట్రాన్సప్లాంట్ అయి సాధారణ జీవితం గడువుతున్న వారు వారి అనుభవాలను పంచుకున్నారు.అనంతరం ప్రత్యేక కిడ్నీ ప్యాకేజీని డాక్టర్లు ప్రారంభించారు.

# మోడీ పర్యటన అంటూ అక్రమ అరెస్టులు చేస్తున్న నాచారం పోలీసులు

## దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి: కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్ మేజర్ న్యూ (సిటీ ప్రతినిధి): శుక్రవారం హైదరాబాద్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా, అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) ఆధ్వర్యంలో ఎటువంటి ధర్నా, ముట్టడి కార్యక్రమాలు ఇవ్వకపోయినా నాచారం పోలీసులు అక్రమంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర ను అరెస్ట్ చేసి నాచారం ఠాణాకు తరలించారు.ఈ సందర్భంగా ★ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర★ మాట్లాడుతూ నాచారం పోలీసులు దురుసు ప్రవర్తన, అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వారు అన్నారు. అరెస్ట్ చేయడానికి వచ్చిన నాచారం పోలీస్ స్టేషన్ గౌరవ కానిస్టేబుల్ జే. సుదర్శన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ ను పక్కన పెట్టి....అసభ్యంగా మాట్లాడటం బాధాకరమన్నారు. వాస్తవానికి ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎటువంటి ధర్నా పిలువులు ఇవ్వలేదని చెప్పినా సదరు కానిస్టేబుల్ వినకుండా దురుసుగా మాట్లాడటం సరికాదన్నారు. కమ్యూనిస్ట్ వాదులమైన తాము రాజ్యాంగ సూత్రాలకు లోబడే ఉంటామని, అటువంటి యువజన సంఘంలో బాధ్యతలలో ఉన్న మా పట్ల పోలీసులు కనబర్చిన తీరు సరికాదని, గౌరవ కానిస్టేబుల్ పై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మోడీ పర్యటన అంటూ విచ్చలవిడి అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘున చర్యేనని వారు ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టు ను ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని వారు అన్నారు. మోడీ నిరంకుశ విధానాలు దేశానికి నష్టమని, మూడోసారి ప్రధానమంత్రిగా కావాలనే మోడీ కి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు.

# ప్రయోగాత్మక శిక్షణతో లోతైన అవగాహన : డాక్టర్ నవీన్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రయోగాత్మక శిక్షణ విద్యార్థులకు వారి రంగంపై లోతైన అవగాహనను కల్పిస్తుందని,సంప్రదాయ విద్య అందించని విస్తృాఎత అవగాహన, నెపుణ్యాలను అందజేస్తుందని రికీ గ్లోబల్ ట్రేడింగ్ సీనియర్ టెక్నికల్ సేల్స్ మేనేజర్ డాక్టర్ నవీన్ కుమార్ కొట్రక్కి అన్నారు. రికీ గ్లోబల్ వ్యవస్థాపకుడు సంజయ్ సి. మెహతాతో కలిసి గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం 'ఫార్మా విద్యార్థులకు అవకాశాలు- విశ్లేషణాత్మక ఇంటర్ సిస్ శిక్షణ'పై ప్రసంగించారు. రికీ గ్లోబల్ నిర్వహిస్తున్న మూడు నెలల శిక్షణ వివరాలను డాక్టర్ నవీన్ తెలిపారు. క్రోమాటోగ్రఫీలో విశ్లేషణా త్మక పరికరాలపై సమగ్ర శిక్షణ ఉంటుందని , ప్రయోగాలు,చేస్తూ నేర్చుకోవడంపై గణనీయమైన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు తమ నెపుణ్యాలను, విశ్వాసాన్ని సింపొందించుకునేందుకు,వాస్తవ ప్రపంచ దృాఎశ్యాలలో సిద్ధాంతిక పరిజ్ఞానాన్ని వర్తింపజేయడానికి వీలు కల్పిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రశంసా పత్రం కూడా అందజేస్తామని, బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగం పొందడానికి అది వీలు కల్పిస్తుందన్నారు. తద్వారా ఆయా కళాశాలలు, నిశ్వవిద్యాలయాలకు ప్రాంగణ నియామకాల సంఖ్య పెరగడానికి కూడా దోహదపడుతుందని డాక్టర్ నవీన్ అభిప్రాయపడ్డారు..తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. రికీ గ్లోబల్ శిక్షణ కోసం గీతం ఫార్మసీ విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ గతాడి శ్రీకాంత్ సమన్వయం చేశారు.

# మల్కాజ్‌గిరిలో ప్రధాని మోడీ రోడ్ షో

- భారీగా తరలి వెళ్లిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్




కొండాపూర్,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచింది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం సాయంత్రం మల్కాజ్గిరిలో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ న్యూ కాలనీ శివాలయం టెంపుల్ వద్ద నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ హవా నడుస్తోందన్నారు, నరేంద్ర మోదీ గారు చేపట్టిన ఎన్నో సంక్షేమ , అభివృాఎద్ధి కార్యక్రమాల వల్ల దేశ ప్రజలకు ఎంతో మేలు జరిగిందని , దేశ ప్రజల కోసం ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం , జి.ఎస్. టి, నగదు రద్దు ఇలా ఎన్నో సహాసాత్మకమైన నిర్ణయాలను తీసుకున్నారని కొనియాడారు, దేశ ప్రజలకు మోదీ గారి హామీ ,మోదీ గారికి దేశ ప్రజల హామీ అని అన్నారు, ప్రజల ఆశీస్సులతో మరలా ముచ్చటగా మూడో సారి అధికారం చేపట్టడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు, చేవెళ్ల పార్లమెంట్ లో కూడా కాషాయ జెండా ఎగరటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, రాధాకృాఎష్ణ యాదవ్, ఎల్లేష్, నాగుల్ గౌడ్ , జితేందర్ ,రాజు శెట్టి, రామిరెడ్డి, రమేష్, ఆకుల లక్ష్మణ్, బాబు రెడ్డి, చంద్ర మోహన్, రవీందర్ నాయక్, వెంకటేష్ ,నరసింహ యాదవ్ , విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దు

ఖైరతాబాద్:మేజర్ న్యూస్ : గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీని తొక్కేస్తూ కాంగ్రెస్ కార్యకర్తల పైన గుండాయిజం చెలాయిస్తూ కేసులు పెట్టినటువంటి కాంగ్రెస్ ద్రోహి అయినా దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని మహిళ నాయకురాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో కాంగ్రెస్ మహిళ నాయకురాలు ఖైరతాబాద్ అన్ని డివిజన్లో అధ్యక్షురాలు పార్వతి, శ్రీదేవి, కమల, ప్రియాంక, కమల యాదవ్ , కవిత మాట్లాడుతూ.. ఖైరతాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి దానం నాగేందర్ కబ్జా కోరని ఆయన పార్టీలోకి వస్తే పార్టీ సర్వనాశనం అవుతుందని అన్నారు. అంతేకాకుండా పార్టీని భ్రష్టు పట్టిస్తారని రేవు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయేందుకు కుయ్యత్తులు పొందుతాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన కబ్జా చేసినటువంటి ఆస్తులను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారని ఆ పార్టీ కనుమరుగు కావడంతో కాంగ్రెస్ పార్టీలోకి జంప్



అవుతున్నాడని కాంగ్రెస్ పార్టీ ప్రేమతో కాదు ఆయన చేరడం లేదని వారు ఎద్దేవా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో దానం ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటే పార్టీ కనుమరుగేది కాయమని ఆయన ఒక ఐరన్ లెగ్గు అని వారు అన్నారు.

# హైదరాబాద్‌లో ప్రారంభమైన విన్‌ఫ్లోరా రెసిడెన్సీ

## విలాసవంతమైన సౌకర్యాలతో ఆకట్టుకునే ఆతిథ్యం

## కొత్త హెూటల్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి, నటి మాళ్విక శర్మ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భోజనప్రియులను ఆకర్షించే రుచికరమైన భోజనం, కస్టమర్లకు హృాఎదయపూర్వక ఆతిథ్యం, విలాసవంతమైన సౌకర్యాలతో హైదరాబాద్ నగరంలో విన్ఫ్లోరా రెసిడెన్సీ శ్రీనగర్ కాలనీలో తన కొత్త లగ్జరీ రెస్టారెంట్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో తెలంగాణ ఐఎక్సైజ్, ప్రొహిబిషన్, టూరిజం మరియు సాంస్కృాఎతిక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు, భారతీయ నటి మాల్విక శర్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. 2,500 చదరవు అడుగుల విస్తీర్ణంలో మరియు 5 అంతస్తులతో కూడిన విన్ఫ్లోరా రెసిడెన్సీ విలాసవంతమైన సౌకర్యాలతో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. హైదరాబాద్ ఆతిథ్యానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటి మాల్విక శర్మ తన ఫిట్ మరియు అందమైన జీవనశైలిని నిర్వహించడానికి తన రహస్యాలను పంచుకుంది. ఆమె జన్యుశాస్త్రం మరియు శాఖాహార ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంది. ఆమె మనశ్శాంతి కోసం ఆశ్రమాలను సందర్శించడం మరియు పఠించడం గురించి కూడా ఆమె



ప్రస్తావించింది. అంతేకాకుండా, త్వరలో విడుదల కానున్న తన రాబోయే చిత్రం హరోం హర కోసం ఆమె తన ఉత్సాహాన్ని వ్యక్తం చేసింది. విన్ఫ్లోరా వ్యవస్థాపకులు సోను అగర్వాల్ మరియు వైభవ్ అగర్వాల్ మాట్లాడుతూ అసాధారణమైన సౌకర్యాలు, చక్కటి భోజనం మరియు హృాఎదయ పూర్వక ఆతిథ్యం ద్వారా అతిథి అంచనాలను మించి విలాసవంతమైన మరియు సౌకర్యవంతమైన తిరోగమనాన్ని సృాఎష్టించడం తమ లక్ష్యాన్ని వివరించారు. రెసిడెన్సీ రూపొందించబడిన అతిథి గదులు మరియు సూట్లు ప్రత్యేకంగా నిలిచాయి. స్థానిక రుచులు మరియు గ్లోబల్ వంటకాలు, అలాగే రూపొంది ంచిన కాక్టెయిల్లు రెండింటినీ కలిగి ఉన్న అగ్రశ్రేణి చెఫ్లచే రూపొందించబడిన విభిన్న భోజన ఎంపికలలో అతిథులు మునిగి పోతారు. వ్యాపారం మరియు సాంఘిక సమావేశాలు రెండింటినీ అందించే ఈవెంట్ స్పేస్ అవసరాన్ని గుర్తిస్తూ, విన్ఫ్లోరా రెసిడెన్సీ అత్యాధునిక సౌకర్యాలను అందిస్తుంది. విన్ఫ్లోరా రెసిడెన్సీ తన అసమానమైన లగ్జరీ మరియు అత్యుత్తమ సేవలను అనుభవించడానికి అతిథులను స్వాగతించడానికి సంతోషిస్తోంది. అసాధారణమైన బసను అందించాలనే నిబద్ధతతో, విన్ఫ్లోరా హైదరాబాద్లో ఆతిథ్యాన్ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# స్వచ్ఛ అల్వాల్‌కు సహకరించాలి

## -ఏఎం హెచ్ ఓ డాక్టర్ మంజుల




అల్వాల్.మేజర్ న్యూస్ అల్వాల్: మన ఆరోగ్యం, మన చేతులలోనే ఉందని, ప్రతి ఒక్క రూ స్వచ్ఛత పాటించి స్వచ్ఛ అల్వాల్ కు సహకరిం చాలని అల్వాల్ సర్కిల్ ఏఎం హెచ్ ఓ డాక్టర్ మంజుల అన్నారు. శుక్రవారం అల్వాల్ పారిశుద్ధ సిబ్బంది ఆధ్వర్యంలో 'స్వచ్ఛత వైపు ఒక అడుగు కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, ప్రతి ఒక్కరూ తమ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. ఖాళీ ప్రదేశంలో చెత్తను వేయరాదని, ఒకవేళ వేసినచో 500 రూపాయలు జరిమానా విధిస్తారని చెప్పారు. స్వచ్ఛ అల్వాల్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జవాన్ లు చిత్తారి రాజు, ఎస్ఎఫ్ ఏలు వెంకటేష్, పురుషోత్తం, విష్ణు, భాస్కర్, గణేష్, సతీష్, బాలు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# ఆనందనిలయానికి రూ.50వేల విరాళం : జీవీఆర్



రిటైర్ట్ ఐఏఎస్ డా.కే.వీ.రమణాచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆనంద నిలయం'కు రూ.50వేల విరాళాన్ని అందించనున్నారు. సామాజిక సేవకుడు వీవీరాఘవరెడ్డి ఈ నగదను విరాళాన్ని అందిస్తున్నారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ జీవీఆర్ ఆత్మీయ పురస్కారాలను 7గురు ప్రతిభావంతులకు ప్రదానం చేయనున్నారు. జీవీఆర్ 83వ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్2న సా. 5గం.లకు త్యాగరాయ గానసభ ప్రధానవేదికపై నిర్వహించను న్నారు. రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. రామరాజు లక్ష్మిశ్రీనివాస్(సంగీతం), వీవీరాఘవరెడ్డి(సాంస్కృతికం), మౌనశ్రీమల్లిక్(సినీగేయం) ,డి.తిరుమలేశ్వ రరావు(కళారంగ౦ం),సీహెచ్ రాగిణి(సినీనటి), డా.కే.నిర్మలావిశ్వేశ్వరరావు(నృత్యం),డా.అపర్ణా ప్రసాద్(నృత్యం)-పురస్కారాలను అందుకోనున్నారు. పోస్టుకార్డు కథల పోటీవిజేతలు-దారం గంగాధర్, కోట్ల వనజలత, డా.ఎం.సుగుణరావు, శైలజామిత్ర, సి.ఎన్.చంద్రశేఖర్‌లకు ఒక్కక్కరికి రూ.1000 నగదు పురస్కారాం ఇవ్వనున్నారు. సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## కరుణా గోపాల్ కు 'అద్రాజా - నారీ శక్తి సమ్మాన్ అవార్డు



హైదరాబాద్, మార్చి 15, 2024: భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు, ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ బోర్డు డైరెక్టర్ కరుణా గోపాల్ వర్తకవికి అమిటీ గ్లోబల్ యూనివర్శిటీ ప్రతిష్టాత్మక అవార్డు 'అద్రాజా - నారీ శక్తి సమ్మాన్ అవార్డు శుక్రవారం అందజేశారు. ఈ అవార్డు వివిధ రంగాలలో గణనీయమైన కృషి చేసిన ఆదర్శప్రాయమైన మహిళలకు ఇస్తుంటారు. పట్టణ సంస్కరణలు, ఆవిష్కరణలు, పాలన, పాలసీ రంగాలలో రెండు దశాబ్దాలుగా ప్రశంసనీయమైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు. సమ్మిళిత నగరాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. అభివృద్ధి, సామాజిక రంగాలలో చేసిన కృషికి ఈ విశిష్ట గుర్తింపును తెచ్చిపెట్టింది. కరుణా గోపాల్ రచనల పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ అమిటీ గ్లోబల్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ఆహ్వాన పత్రంలో 'సమాజం పట్ల మీకున్న నిబద్ధత మన దేశానికి అత్యంత గర్వకారణం. ఈ శుభ సందర్భంగా మిమ్మల్ని సత్కరించడం మాకు చాలా గొప్పగా ఉంది' అని రాసుంది. ఈ అవార్డులు కరుణా గోపాల్ తో పాటు లక్ష్మి సింగ్ (ఐపీఎస్), మాజీ రాజ్యసభ సభ్యుడు రూపా గంగూలీ, కథక్ డ్యాన్సర్ పద్మశ్రీ శోవన నారాయణ్ కు దక్కాయి.

**అమిటీ గురించి ..** భారతదేశంలోని ప్రముఖ గ్లోబల్ ఎడ్యుకేషన్ గ్రూప్ అమిటీ. ఇది రెండు దశాబ్దాల క్రితం స్థాపించబడింది. గ్లోబల్ నాలెడ్జ్ నెట్‌వర్క్‌ను రూపొందించడం ద్వారా గ్లోబల్ బెంచ్‌మార్క్ చేయబడిన విద్యను అందించడం ద్వారా గ్రూప్ నడపబడుతుంది. 1,200 ఎకరాల్లో విస్తరించి ఉన్న క్యాంపస్‌లు,రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూక్లియర్ సైన్స్ నానోటెక్నాలజీ వంటి భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించే రంగాలతో పాటు మేనేజ్‌మెంట్ నుంచి లా వరకు 60 విభిన్న విభాగాలలో 400 కంటే ఎక్కువ ప్రోగ్రామ్‌లను అభ్యసిస్తున్న 200,000 మంది తెలివైన విద్యార్థులకు నిలయంగా ఉంది. ఈ గ్రూప్ 16అంతర్జాతీయ క్యాంపస్‌లను కలిగి ఉంది. అమిటీ యూనివర్శిటీ భారతదేశం 1 నాట్-ఫర్-ప్రాఫిట్ ప్రైవేట్‌గా ర్యాంక్ పొందింది, 160 గ్లోబల్ యూనివర్శిటీలు పరిశోధన భాగస్వాములుగా ఉన్న విశ్వవిద్యాలయం ఇది.

**కరుణ గోపాల్ వర్తకవి గురించి ..** కరుణా గోపాల్.. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన థాట్ లీడర్, ముఖ్య వక్త, భవిష్యత్ వాది. ఆమె రెండు దశాబ్దాలుగా భారతదేశంలో పట్టణ పరివర్తనను ప్రభావితం చేసిన థింక్ ట్యాంక్ కోసం ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు. టెక్నాలజీ ఆవిష్కరణ భవిష్యత్ నగరాలపై కృషి చేస్తారు. ప్లీనరీ స్పీకర్‌గా ఆమె కామన్వెల్త్ లోకల్ గవర్నమెంట్ కాన్ఫరెన్స్ (సీఎల్జీసీ) 2023 , ఆఫ్రికాబ్రిక్స్ ఇన్నోవేషన్ ఫోరమ్ 2023 మాస్కో, రష్యా, సీవోపీ21-యూఎన్ఎఫ్సీసీ (వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్) పారిస్, 2018 ఫ్రాన్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఆమెను యూఏఈ ప్రధాన మంత్రి తమ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ - వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో దుబాయ్‌లో ప్రసంగించడానికి ఆహ్వానించారు. పూర్తి ప్రొఫైల్ ..నుంచి యాక్సెస్ చేయవచ్చు.

## గీత కార్పోరేషన్ పేరును గౌడ కార్పోరేషన్‌గా మార్చాలి .

**గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ విజ్ఞప్తి.**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గీత కార్పోరేషన్ ను గౌడ కార్పొరేషన్ గా మార్చితే రాష్ట్రంలోని గౌడ జాతి బిడ్డలందరికీ వర్తించేలా ఉంటుందని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గీత కార్పొరేషన్ అంటే తాటి చెట్లు ఎక్కే వాళ్లకు వర్తించేలా మాత్రమే ఉంటుందని, గౌడ కార్పొరేషన్ గా మార్చితే 40 లక్షల మంది జాతికి వర్తించేలా ఉంటుందని తెలిపారు. బీసీ వర్గంలోని వివిధ కులాల పేర్ల మీద కార్పొరేషన్లు ఉన్నట్లుగానే, గౌడలకు కూడా గౌడ కార్పొరేషన్ సరైన పేరుగా తామంత భావి స్తు న్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ గౌడ్ ,బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ లు తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలని అంబాల ఈ సందర్భంగా ఉన్నారు..

## వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి-కె. వీరేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ బి.సి. కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందితప్పా,వంజరి కులంపట్లమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని,సి.ఎం. రేవంత్‌రెడ్డి తమ కులంపట్ల సానుకూలంగా వ్యవహారించి,వెంటనే వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలని తెలంగాణ రాష్ర వంజరి సంఘం కార్యవర్గ సభ్యులు, తెలంగాణ గన్నీ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వంజరి కులంలో పేద,మధ్య తరగతివారు అధికంగా ఉన్నారని, వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రకటించకపోతే, తమ కులస్థులంతా ఏకత్రాటిపైవచ్చి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జలమండలి డైరెక్టర్ విజయ్‌రావుతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం జల మండలి డైరెక్టర్ (ఆపరేషన్స్) విజయ్‌రావుతోకల్సి ప్రత్యేకంగా నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ నసీరుద్దీన్,జల మండలి తరపున సి.జి.ఎం.,సి.ఎం.,డి.జి.ఎం.,మేనేజర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నానల్‌నగర్ డివిజన్‌లో తాగునీటిలో కాలుష్యపు నీరు సరఫరా అవుతుందని, వీటిమీద తగిన చొరవ తీసుకోవాలని ఏమ్మెల్యే కోరారు.

## 200 టచ్ పాయింట్స్‌ను చేరుకునేందుకు విస్తరణ కార్యక్రమంతో సిట్రోజెన్ నెట్ వర్క్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ ఇట్రోజెన్ 2024 చివరి నాటికి 200 సేల్స్ అండ్ సర్వీస్ టచ్ పాయింట్స్‌ను సాధించాలనే లక్ష్యంతో తన నెట్ వర్క్ విస్తరణ కార్యక్రమంతో ప్రతిష్మాత్మకమైన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ పరివర్తనాత్మక చొరవ, సాటిలేని సిట్రోయన్ బ్రాండ్ అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ అంకితభావాన్ని నొక్కి చెబుతోంది. దేశ వ్యాప్తంగా వినియోగదారుల నమ్మకాన్ని విస్తరిస్తోంది. ఈసందర్భంగా సిట్రోజెన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ షిషిర్ మాట్లాడుతూ తాము దూకుడుగా సిట్రియోన్‌ని వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని, టైర్1, టైర్2 నగరాలకు తమ ఉత్పత్తుల సామర్థ్యాన్ని విస్తరించాలని చూస్తున్నామన్నారు. తమ ఫోకస్ టైర్3 టైర్4 మార్కెట్‌లకు ముఖ్యంగా దగ్గరలో ఉన్న టైర్1, టైర్2 నగరాలకు వారి ఎదుగుదలకు తగ్గట్టు వారి స్థోమతకు తగ్గ నగరాలకు విస్తరించిందన్నారు. ఈ మార్కెట్‌లు నాణ్యమైన ఉత్పత్తులు, సేవలకు మెరుగైన యాక్సెసిబిలిటీ కోసం ఆసక్తిగా పెరుగుతున్న వినియోగదారుల స్థావరాలను కలిగి ఉందన్నారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః చిక్కడపల్లి పీపుల్స్‌పార్క్‌లో ఓపెన్ జిమ్‌ను కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్,చామర్తి వాణీశ్వరశాస్త్రి , ఇతర బీజేపీ నేతలు,పార్కులో చదువుకునే యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్ .

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : రాబోయే ఐదు నెలలు అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని, నీటి వృథా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం షాపూర్ నగర్ లోని జలమండలి కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అధికారులతో వేసవికాలం నీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు వేసవిలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, జలమండలి డీజీఎం అప్పలనాయుడు, జలమండలి సిబ్బంది రోహిణి, అనూష, రమ్య భారతి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో పునరుద్ధరించిన ఆప్తమాలజీ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన డా. బి.నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలోగల ఆప్తాల్‌మోలోజీ ఆపరేషన్ థియేటర్‌ను పునరుద్ధరించిన నేపథ్యంలో శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా దాత పరేఖ్,ట్రస్టీ రోగి సహాయత ట్రస్ట్‌ల సహకారంతో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ తమ ఆసుపత్రికి దాతలు సహకరించడంవల ,రోగులకు,వారి కుటుంబీకులకు ఎంతో సౌకర్యాలు కల్పించడమేగాక, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఆప్తాలామోలోజీ ఆపరేషన్ థియేటర్ పునరుద్ధరణకు ఎంతో సహకారం అందించిన దాత పరేఖ్ కుటుంబానికి,రోగి సహాయత ట్రస్ట్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ డా.బి. త్రివేణి,ఆర్.ఎం.ఓ.లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎస్సీ విద్యార్థులకు సీట్ల కేటాయింపు- డిఆర్ఓ ఈ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం డి.ఆర్.ఓ. ఈ. వేంకటాచారి పాల్గొని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించి ఏస్సీ విద్యార్థులకోసం కేటాయించిన రెండు సీట్లకుగాను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేకంగా డ్రాను నిర్వహించారు. ఈ డ్రాలో ఇద్దరిని ఏంపిక చేయడం జరిగిందని, మిగతా ఇద్దరిని వేయిటింగ్ లిస్టులో ఏంపిక చేయడం జరిగిందని డి.ఆర్.ఓ.ఈ. వెంకటాచారి తెలిపారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో జిల్లా ఏస్సీ అభివృద్ధి డిప్యూటీ డైరెక్టర్ పి. యాదయ్య,ఏ.ఎస్. డబ్ల్యు.ఓ. జి.గట్టుమల్లు,ఏ.ఎస్.డబ్ల్యు.ఓ. వెంకటేశం,హెచ్.డబ్ల్యు.ఓ.లు పాల్గొన్నారు. డ్రాలో ఏంపిక అయిన విద్యార్థులు డొక్కా రాహుల్, సిరమల్ చిత్రా, వేయింటింగ్ డ్రాలో ఆశా నవనీత,జేరిపోతుల త్రినయ్‌లు ఏంపిక కావడం జరిగిందని డి.ఆర్.ఓ. తెలిపారు.